:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (04.01.2021)

**01.** పల్లవి : ఏడకేడ నీ చెరితలు ఏమని పొగడవచ్చు !
ఈడు లేని మహిమల ఇనవంశ రామా !! !! ఏడకేడ !!

**02.** చరణం : పరమాన్నములో బుట్టి పక్కన తాటకిఁ జంపి !
సరుస విశ్వామిత్రు యజ్ఞముఁ గాచి !
హరుని విల్లువిరిచి అట్టే సీతఁ బెండ్లాడి !
పరశురాముని చేత బలము చేకొంటివి !! !! ఏడకేడ !!

**03.** చరణం : వైపుగ సుగ్రీవు గూడి వాలి నొక్క కోల నేసి !
ఏపున జలధిని గట్టి ఎసగితివి !
దీపించు రావణుఁ జంపి దివిజులను మన్నించి !
ఏపుగ విభీషణుని రాజ్యమేలించితివి !! !! ఏడకేడ !!

**04.** చరణం : సీతతో పుష్పక మెక్కి జిగిని అయోధ్యకు వచ్చి !
గాతల రాజ్యపట్టముఁ గట్టుకొంటివి !
ఈతల శ్రీ వేంకటాద్రి నిటు విజయనగరాన !
నీతితో నెలవుకొని నెగడితివి !! !! ఏడకేడ !!

\- - -


:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (04.01.2021)

**01.** పల్లవి : ఏడకేడ నీ చెరితలు ఏమని పొగడవచ్చు !
ఈడు లేని మహిమల ఇనవంశ రామా !! !! ఏడకేడ !!

**02.** చరణం : పరమాన్నములో బుట్టి పక్కన తాటకిఁ జంపి !
సరుస విశ్వామిత్రు యజ్ఞముఁ గాచి !
హరుని విల్లువిరిచి అట్టే సీతఁ బెండ్లాడి !
పరశురాముని చేత బలము చేకొంటివి !! !! ఏడకేడ !!

**03.** చరణం : వైపుగ సుగ్రీవు గూడి వాలి నొక్క కోల నేసి !
ఏపున జలధిని గట్టి ఎసగితివి !
దీపించు రావణుఁ జంపి దివిజులను మన్నించి !
ఏపుగ విభీషణుని రాజ్యమేలించితివి !! !! ఏడకేడ !!

**04.** చరణం : సీతతో పుష్పక మెక్కి జిగిని అయోధ్యకు వచ్చి !
గాతల రాజ్యపట్టముఁ గట్టుకొంటివి !
ఈతల శ్రీ వేంకటాద్రి నిటు విజయనగరాన !
నీతితో నెలవుకొని నెగడితివి !! !! ఏడకేడ !!

\- - -